# "లవ్ లెటర్"

కొలపల్లి ఈశ్వర్




హృదయరాజ్ రోజూ తాను బస్‌స్టాప్‌లో చూసే జాస్మిన్‌ని పీకల్దాకా ప్రేమించేశాడు. ఆ అమ్మాయి పేరు జాస్మిన్ అవునో కాదో గానీ మల్లెపువ్వులాంటి తెల్లటి పంజాబీ డ్రెస్‌లో కనిపిస్తుంది కాబట్టి అలా అనుకున్నాడు. నెలరోజుల్నుండీ తాను రెగ్యులర్‌గా సైటు కొడుతున్నాడు కానీ ఆ అమ్మాయి రెస్పాన్సేమిటో తెలిసి చావడం లేదు. అందుకే రెండొందల పేజీల చెల్లెలినోట్ బుక్కు మొత్తం పాడు చేసి ఒక్క పేజీ లవ్ లెటరు రాశాడు. అందమైన నీలిరంగు కవర్లో ప్రేమలేఖను

# ప్రియదత్త

## సకుటుంబ సచిత్ర వార పత్రిక

## 15.01.2003 సంచిక

## సంక్రాంతి సంచికగా వెలువడుతుంది.

ఈ సంచికలో ప్రచురణకి రచనలు, కార్టూన్‌లు, ఛాయా చిత్రాలు 21.12.2002 లోగా పంపవలసిందిగా కోరుతున్నాము.

సంపాదకుడు

సీల్ చేసి హృదయరాజ్ తన హృదయరాణి కోసం వేచి చూశాడు. ఆమె రానే వచ్చింది. అదృష్టం... జనం అంతగా లేరు.

డిజిటల్ సౌండ్ సిస్టమ్‌లో అదురుతున్న గుండెలతో వెళ్లి... 'హలో' అన్నాడు.

"హలో" అంది...

లెటర్ ఆమెకిచ్చి తన పనైపోయినట్టుగా వెనుదిరిగాడు. ఆమె అదోలా చూస్తోంటే... గబగబా నడచి కొంచెం దూరంలో ఉన్న చెట్టుకింద హోటల్‌కి వెళ్లి... బయట వేసిన బల్లపై కూర్చుని ఆతృతగా చూడసాగాడు.

ఆ అమ్మాయి అటూ ఇటూ చూసి, ఆ లెటర్ ఓపెన్ చేసింది. వెంటనే ఠక్కున లేచి చేతిలో లెటర్‌తో అటూ ఇటూ తిరిగింది రెండుసార్లు. అంతలో అక్కడికి ఒక దారాసింగ్ వంటి కండలు తిరిగిన దృఢకాయుడొకడు వచ్చాడు. ఆమె అతని వద్దకు వెళ్లి... ఏదో చెప్పి ఆ లెటర్‌ని అతని చేతికందించింది. అతను ఏదో అడిగితే... హృదయరాజ్ వైపు వేలెత్తి చూపించింది. హృదయరాజ్ పై ప్రాణాలు పైనే పోయాయి. గతుక్కుమన్నాడు. అంతలో ఆ దారాసింగ్ లెటర్ అటూ ఇటూ తిప్పి... హృదయరాజ్ వైపు చూస్తూ లేచి నిలబడ్డాడు. తల అడ్డంగా ఊపుతూ ఏదో అన్నాడు.

జాస్మిన్ ఆ లెటర్ తీసుకుని కొంచెం ముందుకు నడచి.. అక్కడే సిగరెట్టు దమ్ము కొడుతున్న ఓ కానిస్టేబుల్‌ను సమీపించి, ఆ లెటర్‌ని అతనికి ఇచ్చి ఏదో చెప్పసాగింది.

హృదయరాజ్ తనకు యమరాజానుండి పిలుపు ఖాయం అనుకున్నాడు. భయంతో అతని వళ్లు కంపించసాగింది. గజగజవణుకుతూ లేచి నిలబడ్డాడు.

తనని ప్రేమించడం ఇష్టం లేకపోతే, డైరెక్టుగా చెప్పొచ్చు కదా! ఇలా రౌడీలకూ, పోలీసులూ చెప్పి తనను తన్నించడం దేనికి! అనుకున్నాడు.

ఆ కానిస్టేబుల్ హృదయరాజ్ వైపు చూస్తూ మళ్లీ లెటర్‌ని చూసి.. తల ఊపుతూ... చేతిలోని లాఠీ ఎత్తి హృదయరాజ్ దగ్గరకు వెళ్లు అన్నట్టు సైగచేశాడు.

అంటే "నువ్వెళ్లు, నేనొస్తున్నా" అని అర్థం కాబోలు అనుకున్నాడు హృదయరాజ్. ఇంకాసేపుంటే ఆ రౌడీ, ఈ పోలీసూ... తన వళ్లు చీరేస్తారు అనుకుంటూ వేగంగా అక్కడనుంచి కదిలాడు.

జాస్మిన్ వేగంగా నడుస్తూ అతని వైపే వస్తోంది. దూరంగా... వస్తాదూ, పోలీసూ... తనకేసే గుడ్లప్పగించి చూస్తున్నారు.

పారిపోవాలి... తప్పదు... అనుకుంటూ వేగంగా అడుగులు వేశాడు. జాస్మిన్ వెనకనుండి "హలో... ఒన్ మినిట్" అంది బిగ్గరగా.

వళ్లంతా చెమటలు పడుతుంటే ఆగి, వెనుదిరిగి ఆమె వద్దకు గబగబా వచ్చి ఆమె కాళ్లపై పడిపోయాడు... హృదయరాజ్.

ఆమె నిర్ఘాంతపోయి చూస్తుంటే -

"సారీ... ఐయామ్ సారీ సిస్టర్... తప్పయింది... ఇంకోసారి లెటర్ రాయను" అని ఏదేదో అంటున్నాడు.

"హేయ్... ఏం మాట్లాడుతున్నావ్ నువ్వు? ఈ లెటర్ నాకు ఇచ్చావ్... కానీ ఇది తెలుగులో రాసి వుంది. నాకు తెలుగు మాట్లాడ్డం వచ్చుకానీ చదవడం రాదు... నేను బెంగాలీ అమ్మాయిని. అందుకే వాళ్లని అడిగాను. వాళ్ళకు రాదట. నీచేతే చదివించుకుందామని వచ్చాను. అయినా... అదేంటి! అంత భయపడిపోతున్నావ్? ఇలా లవ్ లెటర్ ఇచ్చి అలా వణికిపోయి 'సారీ సిస్టర్' అన్నావ్. నీలాంటి పిరికివాడికి సిస్టర్‌గా ఉండడమే నయం. ఇంక వెళ్లు" అంటూ ఆ లెటర్‌ని పరపరా చించి ముక్కలు చేసి హృదయరాజ్ మొహంపై విసిరేసి వెళ్లిపోయింది ఆ అమ్మాయి. ❋

